VISALAANDHRA, VIJAYAWADA PHONE: No 376

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

సంపుటి 10] విజయవాడ • 31 డిసెంబరు 1960 శనివారం • [సంచిక 274

శ్రీనగర్‌లో మంచు జడులు

శ్రీనగర్, డిసెంబరు 30

శ్రీనగర్, కాశ్మీర్ లోయలోని తదితర ప్రాంతాలలో గత రాత్రి పెద్ద యెత్తున మంచు కురిసింది శ్రీనగర్‌కు, జమ్మూ, తదితర ప్రాంతాలకు [illegible] వాహనాలు దెబ్బ తిన్నాయి

బస్ ప్రమాదంలో 50 మంది మృత్యువాత

పాట్నా, డిసెంబరు 30

మహాబాద్ జిల్లా దకపాల్ వద్ద జరిగిన ఒక బస్ ప్రమాదంలో 50 మంది మరణించారు సత్రిగంజ్ నుండి తిరిగి వస్తూ బస్ ఒక చెట్టును గుద్దుకొని తిరగబడింది పెట్రోలు టాంకు అంటుకొని లోపలివారు బైటికి రాలేకపోయారు వనిపోయారు

రక్షణచర్యలను పటిష్టంచేయాలని సింహళప్రభుత్వనిర్ణయం

కేథలిక్ వర్గాల కుట్రలు, భాషా దురభిమానవాదుల చర్యల దృష్ట్యా జరిగిందని వెల్లడి

సర్వశక్తులు వినియోగించి శాంతి భద్రతలు స్థాపిస్తామని మంత్రివర్గ ప్రతినిధి ప్రకటన

కొలంబో, డిసెంబరు 29

ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేథలిక్ వర్గాలు సాగిస్తున్న కుట్రలు, మత, భాషా దురభిమానాలను రెచ్చగొట్టేందుకు మిత వాద ప్రతిపక్షపార్టీలు చేస్తున్నయత్నాల దృష్ట్యా సింహళ ప్రభుత్వం జనవరి 1 వ తేదీ నుండి చట్టబద్ధమైన రక్షణ చర్యలు తీసుకో నిశ్చయించింది సర్వాధికారాలు వినియోగించి ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడుతుందని సింహళ మంత్రివర్గ కార్యదర్శి నాయకుడు డిసిల్వా ఒక రేడియో ప్రసంగంలో ఈ విషయం స్పష్టంచేశారు

మూడవ సంవత్సరంలో మూడు వైపులనుండి దేశంలో శాంతి భద్రతలకు భంగంవాటిల్లకుండునట్లు జాగ్రత్తతో కింద ప్రభుత్వం తన రక్షణ చర్యలను పటిష్టం చేసుకోవడానికి నిర్ణయించుకొన్నది.

ఒకటి ప్రభుత్వం పడిపోయుందేందే స్కూళ్లను స్వాధీనం చేసుకోవడం కలవ కోసమే కేథలిక్కులు ఆందోళన ప్రారంభించారు.

రెండు: జనవరి ఒకటవ తేదీనుండి అధికార భాషగా సింహళ భాషను ప్రవేశపెట్టడంతో కొందరికి కష్టంగా వున్నది వారు హర్తాళ్‌కు పిలుపు నిచ్చారు. దీనితో దేశంలో శాంతి ఉద్రిక్త వాతావరణం పెరిగింది.

[illegible] ప్రభుత్వం నేడు అత్యవసర [illegible] పైచట్టం కనిపిస్తోంది. ఇటీవల పోలీసు కాల్పులకు, దాని ఫలితంగా ముగ్గురు మరణానికి దారితీసిన పరిణామాలు బహిరంగసభను ఏర్పాటు చేసింది ఈ యునైటెడ్ నేషనల్ పార్టీవారేనని ప్రభుత్వం నిర్ధారించింది

ఈ పార్టీ పేరును ఎత్తకుండానే ఇటీవల ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఒక ప్రకటన చేస్తూ, పాఠశాలల జాతీయకరణ విషయంపై తమది సాత్వికవిరోధాభ్యవం అని చెప్పకొచ్చేవారితో చేతులు కలుపడం ద్వారా ఒక రాజకీయపార్టీ తన స్వార్థపూరిత లక్ష్యాలకు కాపాడుకోవ ప్రయత్నిస్తోందని విమర్శించారు.

కడకాలి దేశప్రజల క్షేమాన్ని [illegible] ప్రస్తుతం సింహళ మంత్రివర్గ [illegible] బాధ్యతగా వ్యవహరిస్తున్న [illegible] ప్రపంచం [illegible] దేశంలో శాంతిభద్రతలను [illegible] పాడడానికి, ప్రభుత్వం తన కార్యక్రమాన్ని అమలుజరుపేందుకు తన సర్వాధికారాలను వినియోగిస్తూందని చెప్పారు

ఎవరికి సాపేక్షపట్టుకోలేకుండాపోయి రాజకీయాందోళన [illegible] శాంతి భద్రతలు నెలకొల్పడానికి, ప్రభుత్వం తన కార్యక్రమాన్ని అమలుజరుపేందుకు తన సర్వాధికారాలను వినియోగిస్తూందని చెప్పారు

[illegible] ప్రభుత్వం [illegible] ఇటీవల పరిణామాలు [illegible] శాంతి భద్రతల సమస్యపై ప్రభుత్వం తన బాధ్యతల నిర్వహణకు సర్వ సిద్ధంగా వున్నదని చెప్పదలచినట్లే ఈ విషయమై అధికార వర్గాలేమీ చెప్పడంలేదు

అది మితిమీరిన మతోన్మాదమై కాపాడే ఆ వ్యక్తులపై ప్రభుత్వం తగిన గట్టి చర్యలు తీసుకుంటుందని అయిన తెలిపారు

సింహళ మంత్రివర్గం ప్రతిరోజూ సమావేశ మవుతోందనీ, డి సిల్వా రేడియో ప్రసంగానికిముందు, ఉన్న పరిస్థితులతో కలసి మంత్రివర్గం దేశంలో ప్రస్తుత పరిస్థితినిగూర్చి సమీక్షించిందనీ ఇక్కడి "టైమ్స్ ఆఫ్ సీలోన్" పత్రిక వ్రాసింది

ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా మంత్రివర్గం ప్రజా భద్రతపట్ల జాగ్రత్తగా కూర్చి కూడా చర్చించినట్లు తెలుస్తోంది అత్యవసర పరిస్థితు లేర్పడ్డప్పుడు శాంతి భద్రత లేర్పడడానికి సాయుధ దళాలను వినియోగించేందుకు ఈ చట్టం ప్రభుత్వానికి అధికారం నిస్తుంది.

అత్యవసర పరిస్థితులేర్పడినప్పుడు ఆ పరిస్థితి ఎదుర్కొనే కార్యనిర్వాహకులకు అవసరమైన పరుగులు పెట్టే పంపడానికి తాను సిద్ధమేనని, అయితే ఇది బిల్లుపై పార్లమెంటులో సాధారణచర్చ జరిగిన తరువాతనే సాధ్యమవుతుందని ప్రధానమంత్రి గాస్టన్ విక్రమసింగ్ ఒక సోషలిస్టు ప్రతినిధికర్తకు చెప్పారు. ప్రధానమంత్రిని అంతియాలు నేడు ప్రజలు చూడండి కోరారు.

బెల్జియం రాజు విహార యాత్ర

సమ్మె ఉధృతం ఫలితంగా

వాయిదా

బ్రస్సెల్స్, డిసెంబరు 29

సరిపడేతంగా బెల్జియం రాజు బౌడిక్ తలపెట్టిన విహారయాత్రను మధ్యలోనే విరమించి, నెదర్లాండ్స్ నేడు విమానంలో ఇంటికి బయలుదేరారు. బెల్జియంప్రజల్లో సమ్మె ఉధృతం కావడమే రాజు విహార యాత్ర రద్దుచేసుకోవడానికి కారణం

నేడు రాజధానిలో సమ్మె ఉధృత రూపం ధరించింది ఇక్కడ "పెద్ద డిపార్టుమెంటు స్టోరు కిటికీలను సమ్మె ప్రదర్శకులు పగులగొట్టారు బ్యాంకులు కిటికీలనుకూడా విరగ్గొట్టారు. ప్రముఖ రోమన్ కాథలిక్కు ప్రతిష్ఠ ఆధిక్యపై దాడిజరిగింది.

కిటికీగుండా వచ్చిన బోల్టు ఒకటి కంటికి తగలగా బ్యాంకు మేనేజర్ బ్యాంకులో పనిచేస్తున్న ఒక ఉద్యోగి గాయపడ్డారు

కాని తలపెట్టిన సమ్మెల విధానాలిల్లకు సాధ్యమైన సవరణలనుగూర్చి చర్చించేందుకై బిల్లును పార్లమెంటుకు సంఘాలకు త్రిపక్ష సంప్రదాయానికి తాను సిద్ధమేనని, అయితే ఇది బిల్లుపై పార్లమెంటులో సాధారణచర్చ జరిగిన తరువాతనే సాధ్యమవుతుందని ప్రధానమంత్రి గాస్టన్ విక్రమసింగ్ ఒక సోషలిస్టు ప్రతినిధికర్తకు చెప్పారు. ప్రధానమంత్రిని అంతియాలు నేడు ప్రజలు చూడండి కోరారు.

బస్సులపై రాళ్లు, తుపాకీ కాల్పులు

బ్రస్సెల్స్, డిసెంబరు 29

బెల్జియంలో పదిరోజులుగా సాగుతూన్న సమ్మె ఉధృతరూపం వహించుతోంది ఏదిలో గడుస్తున్న బస్సులపై ఇక్కడ నేటి రాత్రి ఎవరో తుపాకీ కాల్పులు సాగించారు ఈ సమరం ఫ్యాక్టరీలమయం. బస్సు పార్శ్వభాగంలో [illegible] ప్రక్షిప్తమైపోయాయి [illegible] వారులలో ఈ ఘటన జరిగింది ఈ సమరసమీపంలోవున్న [illegible] రాళ్ళు రువ్వారు వారికి పోలీసు కాపుకు సమ్మెదారులు బోల్డ్ కొట్టేందుకు ప్రయత్నించారు, కాని పోలీసులు వారిని చెదరకొట్టారు

సమ్మెను భగ్నంచేస్తూ, ఒక విద్యుత్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులపై మూడు వాహనాలలోనుండి ప్రదర్శకులు కాల్పు చేయి చేసి కొన్నారు ఎవరు తగిలినవారిని తన్నికాల్చి పోయారు. ఈ కర్మాగారంలోని కొన్ని కిటికీలను బద్దలుకొట్టారు

పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించారు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం ఇది మూడవసారి ఇరువురలో ఘింట్ లోను, ఆంట్ వెర్ప్‌లోను బాష్పవాయువు వుపయోగించారు

సంత్ ఫతేసింగ్ పరిస్థితి

అమృతసర్, డిసెంబరు 29

ఆమరణ నిరాహారదీక్ష పూనిన అకాలీదళ నాయకుడు సంత్ ఫతేసింగ్ ఆరోగ్యం ప్రమాదకర స్థితిలోకి దిగ్గిపోతున్నట్లు నేడు డాక్టర్లు ప్రకటించారు రోజంతా ఆయన మగతలోనే ఉన్నారు. బలహీనత హెచ్చింది. ఆయన గుండె, ఊపిరితిత్తులు బాగానే పనిచేస్తున్నాయి ఉష్ణకటిపిన నీటిని అప్పుడప్పుడు తీసుకుంటూ వచ్చారు

లా వో స్

కంట్రోల్ కమిషన్‌కు అమెరికా వ్యతిరేకత

విదేశాంగ ప్రతినిధి పత్రికాగోష్ఠి

వాషింగ్టన్, డిసెంబరు 29

లావోస్ పరిస్థితిని ఎదుర్కొనడంలో "ఉపయోగించవలసిన సాధనాల విషయంలోనూ, అనుసరించవలసిన పద్ధతుల విషయంలోనూ" అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య అభిప్రాయ భేదాలున్నవని అమెరికా విదేశాంగశాఖ నేడు వెల్లడి చేసింది

అయితే లావోస్ "స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాలను కాపాడాలనేదే" ప్రధాన లక్ష్యంగా ఉండాలనే విషయంలో మూడు ప్రభుత్వాలకూ ఏకీభావముందన్నారు

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ నేడు పత్రికాగోష్ఠిలో ఈ విషయాన్ని బయటపెట్టారు

లావోస్ విషయమై పశ్చిమ రాజ్యాలు మూడింటిమధ్య తీవ్రమయిన అభిప్రాయ భేదాలేర్పడ్డాయని పత్రికలలోపడిన వార్తలకు విదేశాంగశాఖ తయారుచేసిన జవాబును తీయడ ఈ గోష్ఠిలో ఇదివి వివరించారు

[illegible] పరిస్థితి ఎదుర్కొనడంలో "ఉపయోగించవలసిన సాధనాల విషయంలోనూ, అనుసరించవలసిన పద్ధతుల విషయంలోనూ" అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య అభిప్రాయ భేదాలున్నవని అమెరికా విదేశాంగశాఖ నేడు వెల్లడి చేసింది

అయితే లావోస్ "స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాలను కాపాడాలనేదే" ప్రధాన లక్ష్యంగా ఉండాలనే విషయంలో మూడు ప్రభుత్వాలకూ ఏకీభావముందన్నారు

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ నేడు పత్రికాగోష్ఠిలో ఈ విషయాన్ని బయటపెట్టారు

లావోస్ విషయమై పశ్చిమ రాజ్యాలు మూడింటిమధ్య తీవ్రమయిన అభిప్రాయ భేదాలేర్పడ్డాయని పత్రికలలోపడిన వార్తలకు విదేశాంగశాఖ తయారుచేసిన జవాబును తీయడ ఈ గోష్ఠిలో ఇదివి వివరించారు

[illegible] కమిషన్ [illegible] ప్రతినిధి [illegible] ప్రతినిధి [illegible] ప్రతినిధి

బలూబాతెగలుహత్యలు చేశాయనడం అబద్ధం

కాంగోలో విరాస అధికారుల స్పష్టీకరణ

ఎలిజబెత్‌విల్లే, డిసెంబరు 29

కాటంగా రాష్ట్రంలో రైలు ప్రయాణీకులను బలూబా తెగలవారు పెద్దయెత్తున హత్య చేశారన్న వార్త వాస్తవ విరుద్ధమని విరాస నేడొక ప్రకటనలో స్పష్టంచేసింది

పత్రికా విలేకరుల సమావేశంలో ఆ ప్రకటనను విరాస ప్రతినిధి చేశారు ప్రకటనలో యిలా వుంది

"రైలును విరాస అధికారులు కాపలాకాస్తున్నారు అలాంటి పరిస్థితుల్లో కొందరు ఆరోపించినట్లుగా బలూబా తెగలు అంత సంఖ్యలో హత్య చేయడం అసంభవం.

బుకామావద్దకు రైలు వచ్చినప్పుడు తగిన భద్రత కల్పించడానికి విరాస సైనికులు గస్తీ తిరుగుతున్నారు

ఎలిజబెత్‌విల్లేలో విరాసకు చెందిన విరాస అధికారి కర్నల్ హెన్రీ బ్రైన్ బుకామావద్దకు వెళ్లారు. అక్కడ ఒక్కరుకూడా హత్యగావింపబడలేదని ఆయన తెలియజేశారు రైలు బుకామా నుండి కామివాకు నిరవధికంగా వెళ్ళిపోయిందని కూడా బ్రైన్ తెలియజేశారు.

గ్రామీణులకువద్దకు బలూబా తెగలవారు వెళ్ళారు కాని విరాస సైనికులు రెండుసార్లు కాల్పులు పేల్చడంతో వారు వెళ్ళిపోయారని బ్రైన్ వివరించారు

విరాస రక్షణ కావాలని ఒక్క ప్రయాణీకుడుకూడా కోరలేదు అలాగే బలూబా తెగలు తమను బెదిరించారని కూడా ప్రయాణీకులు అనలేదు."

బలూబా తెగలు రైలు ప్రయాణీకులను యిప్పటికి హత్యచేశారని కాటంగాండి పచ్చిన వార్తలు మొట్లో ఆరోపించాయి

రైలుకద్దకు యెవ్వరూ వెళ్ళలేదనీ, ప్రయాణీకులు స్వేచ్ఛగా వెళ్ళిపోయారనీ లియోపాల్డ్‌విల్లేలో గస్తీ తిరిగే విరాస కస్టోడియన్ తెలియజేసిందో విరాస ప్రతినిధి అన్నారు

కాటంగా సైన్యానికి చెందిన ఒక్క సైనికుని శరీరం మాత్రమే అక్కడ వున్నదనీ, పెద్దపెట్టున హత్యలు జరిగాయనడం గోరంతలు కొండంతలు చేసి చెప్పడమేననీ బ్రిటిషు అధికారి ఒకరు అన్నారు

కాంగోకు మధ్యవర్తి సంఘం ప్రయాణం

విరాస, డిసెంబరు 29

కాంగోపై విరాస మధ్యవర్తిత్వ సంఘం జనవరి ఒకటవ తేదీన బయలుదేరి మూడవతేదీ లియోపాల్డ్‌విల్లేకి చేరుకొంటుందని విరాస కార్యదర్శి హామర్‌షెల్డ్ నేడిక్కడ ప్రకటించారు

కాంగోపై సలహా సంఘంతో సంప్రతించిన మీదటనే హామర్‌షెల్డ్ ఈ ప్రకటనచేశారు. కాంగో అధ్యక్షుడు కసవూబూతో మాట్లాడినతర్వాత తేదీ నిర్ణయమైందని ప్రకటనలో కార్యదర్శి తెలియజేశారు

మధ్యవర్తి సంఘంలోని ముగ్గురు సభ్యులు గత పదిహేను రోజులనుండీ కాంగోలోనే వుంటున్నారు. వీరు సైబీరియా, ఇథియోపియా, మలయా దేశాలకు చెందినవారు.

ఘనా, భారతదేశం, లైబీరియా, మొరాకో, పాకిస్తాన్, సెనెగాల్, సూడాన్, ట్యునీషియాల ప్రతినిధులతో కూడిన మధ్యవర్తిసంఘం వచ్చే ఆదివారం కాంగోకుబయలుదేరుతుంది

ఇండోనేషియా తన ప్రతినిధిని మధ్యవర్తి సంఘంనెంట పంపదని తాజాగా అందిన వార్తలు తెలియజేస్తున్నాయి. మొదట్లో ఈ ప్రతినిధి కూడా వెళ్తారని తెలిపింది.

పంజాబీ ప్రజలపట్ల ప్రభుత్వ వివక్ష

పెద్ద పొరపాటని శ్రీ రాజాజీ విమర్శ

మద్రాసు, డిసెంబరు 28

పంజాబీ భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనేకోరికపట్ల భారత ప్రభుత్వం వివక్ష చూపడం పెద్ద పొరపాటని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజాగోపాలాచారి నేడిక్కడ అన్నారు.

శ్రీ రాజాగోపాలాచారి నేడొక పత్రికా ప్రకటనలో యిలా తెలియజేశారు

"పంజాబీ ప్రజలు ధైర్యవంతులు సైనికుల్లాంటి వారు భారతదేశ కీలకమైన సరిహద్దులో నివసిస్తున్నారు అనేక సందర్భాల్లో వారు స్వాతంత్ర్యం, అభివృద్ధికొరకు ఆదర్శవంతంగా పనిచేశారు. అలాంటి వారిపట్ల భాషారాష్ట్ర విభజనలో వివక్ష చూపడం హేతుబద్ధంగా లేదు

అకాలీ నాయకుడు శ్రీ సంత్‌ఫతే సింగ్ పంజాబీ సుబాకొరకు ఆమరణ నిరాహారదీక్ష పూనారు. దానివల్ల పరిస్థితి చాల ప్రమాదంగావుంది. ప్రేలుడు దశకు వచ్చింది. అందువల్ల అదనులో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలి.

నిరాహారదీక్షను నేను అంగీకరించను. కాని; ఆత్మబలిదానాన్ని నేను అర్థం చేసుకోగలను ధైర్యవంతులైన ప్రజలను తిరుగుబాటు చేయురలని వచ్చేంతవరకూ తీసుకొని వెళ్తే వారిని ఆదుపులో పెట్టడం కష్టమవుతుంది, వారు చావుకైనా తెగిస్తారు. ప్రజాభిప్రాయం, ప్రభుత్వ వైఖరి ఈ నిరాహారదీక్షను సమర్థిస్తున్నాయి. భాషారాష్ట్రాల విభజనవల్ల ప్రమాదకరమైన ఫలితాలు ఉత్పన్నమయ్యాయి వీటిని చక్కబరచుకోనేందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి."

భారతీయ తాత్విక మహాసభ

రెండవనాటి విశేషాలు

వాల్తేరు, డిసెంబరు 29

35వ భారత తాత్విక మహాసభ రెండోనాటి సమావేశంలో నలుగురు ప్రసంగించారు.

తత్వశాస్త్ర విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వీణా కపేంద్ర గాడ్గిల్, మానసికశాస్త్ర విభాగం అధ్యక్షులు శ్రీ ఎస్ పి ఆదినారాయణగారు, తత్వశాస్త్ర చరిత్ర విభాగం అధ్యక్షులు డా॥ ఎ. నాగరాజారావుగారు, నీతి, సామాజికతత్వశాస్త్ర విభాగం అధ్యక్షులు ఆచార్య బి జి తివారి గారలు ప్రసంగించారు

ప్రతాప్ సేత్ వేదాంత వాక్షికోపన్యాసము ఆచార్య కె సచ్చిదానందమూర్తిగారు, బుద్ధజయంతి వుపన్యాసం ఆచార్య కాళిదాస భట్టాచార్య గారు చేశారు

రాత్రి 6 గంటలకు న్యూయార్క్‌కు చెందిన, సమ్యక్ విద్యాబోధ సంస్థ ఉపాధ్యక్షులు డా॥ కుంజ్ ప్రసంగించారు. శాస్త్రాలను, కళలను సమన్వయం చేయడం యీ సంస్థ ఉద్దేశం.

"ప్రళయానికిముందు" అన్న నాటికను ఆంధ్ర విశ్వకళా పరిషత్ పూర్వ విద్యార్థులు అరుబయలు రంగస్థలంలో ప్రదర్శించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆధ్యర్యావ యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ సహకారంతో నడుస్తున్న యీ తత్వశాస్త్ర మహాసభకు 100 మంది దేశీయ ప్రతినిధులు, 6 గురు విదేశ ప్రతినిధులు హాజరయ్యారు

ప్రతినిధులకు నేటి సాయంత్రం విశాఖ మున్సిపాలిటీ పౌరసన్మానం చేస్తుంది

మందుల పరిశ్రమలో లాభాలుతగ్గించుకోండి

లేనిపక్షంలో జాతీయంచేయాలన్న ఆందోళన సంభవమని కేంద్ర ఆరోగ్యమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 30

మందుల పరిశ్రమ యజమానులు తమ లాభాలను తగ్గించుకోకపోతే ఈ పరిశ్రమను జాతీయంచేయాలన్న ఆలోచన ప్రజలలో ప్రారంభమవుతుందని కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి పి కర్మార్కర్ నేడిక్కడ అఖిల భారత ఫార్మస్యూటికల్ కాంగ్రెస్ 13వ మహాసభలో అన్నారు

మందులను ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ ధరకు అమ్మాలని ఆయన హెచ్చరించారు. మందుల పరిశ్రమను జాతీయం చేయవలసిన అవసరం కొంత కాలంవరకు కల్గకుండా ఉంటుందని తా నాశించుతున్నట్లు శ్రీ కర్మార్కర్ తెలియజేశారు. ఆయన ఇలా అన్నారు

"మందుల ధరలను తగ్గించడానికి ఈ మందుల గురించి విపరీతంగా జేసే ప్రచారం, ప్రకటనలు తగ్గించుకోవడం ఒక మార్గం

ప్రభుత్వం ఇటీవల అత్యవసరమైన మందుల జాబితాను, వాటిని తయారు చేసుకొనే విధానాన్ని ప్రకటించింది

ఈ జాబితాలోని మందులను తయారుచేసి వీటిని చౌకగా అమ్మడంలో పోటీపడవలసిందిగా నేను మందుల వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను"

భారతదేశంలోని ఓషధుల నుండి మందులను తయారుచేయడానికి గల అవకాశాలను శ్రీ కర్మార్కర్ వివరించారు

సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ టి ఆర్. శేషాద్రి మందుల పరిశ్రమలో ఇటీవల జరిగిన పరిశోధనల గురించి తెలియజేశారు

ఓషధుల కేంద్ర సంస్థను త్వరలో ఏర్పాటుచేయడానికి యత్నాలు జరుగుతున్నాయనీ, దేశీయ ఓషధుల నుండి మందులను తయారు చేయడానికి తగు కార్యక్రమాన్ని ఈకేంద్రసంస్థతయారు చేస్తుందనీ అన్నారు

అమెరికావ్యతిరేకత

(1 వ పేజీ తరువాయి)

వరకు రూఢి చేయలేక పోతూందని అన్నారు

1954 నుండి ఉత్తరవియత్నామ్ వారూ, పాథెట్ లావో పక్షమూ లావోస్‌లో కపట నాటకమాడుతున్నాయని ఈ ప్రకటనలో ఆరోపించారు అందుచేత, లావోస్‌లో కి ఉత్తరవియత్నామ్ సేనలు వచ్చినా రావచ్చు నన్నారు

మొదటి ప్రకటనలో పేర్కొన్న "సాధనాలూ, విధానాల"ను గురించిన వివరణను విలేకరులు తెలుసుకోగోరారు ఈ విషయమై బోలెడంత ఊహాగానం సాగిందనీ, అయితే తానా వివరాల్లోకి పోదలచుకోలేదనీ లింకన్ వైట్ అన్నారు

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులే కాకుండా ఇతర దేశాలుకూడా ఆసక్తి కలిగి ఉండవచ్చునని, కాని తాను వివరాల్లోకి పోదలచుకోలేదనీ లింకన్ వైట్ అన్నారు.

భారత, కెనడా, పోలెండు దేశాల ప్రతినిధులతో కూడిన యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘం (ఇండో చైనా యుద్ధ విరమణకై 1954 లో జరిగిన జెనీవా ఒడంబడిక ఫలితంగా ఏర్పడిన సంఘం) తిరిగి లావోస్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు లావోస్ ప్రధానిచేత ఒప్పించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పి అమెరికా ప్రభుత్వం ఈ ప్రయత్నాలను బలపరుస్తుందా అని ఒక బ్రిటిష్ విలేకరి అడిగాడు.

"బ్రిటిష్ ప్రభుత్వపు వైఖరిని మీరు సరిగా వ్యక్తంచేస్తున్నారా అని నా అనుమానం" అని లింకన్ వైట్, దీనికి జవాబుగా అన్నారు

లింకన్ వైట్ ఇంకా ఇలాఅన్నారు

ఒక లక్ష్యాన్ని చేరుకోడానికి నేరు నేరు మార్గాలను అవలంబించడం మానవ సహజం ప్రభుత్వాల విషయం కూడా ఇంతే ఎటువంటి వైఖరి అవలంబించాలి, సమస్య నెలా పరిష్కరించాలి అనే దాని విషయమై భిన్నాభిప్రాయాలున్నాయి

లావోస్‌లో యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘం తన కార్యకలాపాలు తిరిగి ప్రారంభించేలా చేయాలన్న ప్రతిపాదనను అమెరికా పూర్తిగా నిరాకరించినట్లేనా అని ఒకవిలేకరి అడిగాడు

ఆ విషయమై తానేమి చెప్పదలచుకోలేదనీ, ఇంతకూ అది లావోస్ రాజకీయ ప్రభుత్వం నిర్ణయించవలసిన విషయమనీ లింకన్ వైట్ అన్నారు

ఈ యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘాలు నిష్ప్రయోజనమైనవని అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగుల వ్యాఖ్యానం లావోస్ రాజధాని వియంతియాన్‌లో ఇటీవల యుద్ధం సాగుతూన్న రోజుల్లో ఉత్తరవియత్నామ్ సేనలు లావోస్‌లో సమాయత్తం కావారంభించాయనీ, అయినా ఉత్తర వియత్నామ్‌లోని యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘం ఈ విషయమై పరిశీలించడానికి అవసరమయిన జీపుకార్లుకూడా లేకుండా పోయాయనీ వీరు అంటున్నారు ఈ సంఘాల నిష్ప్రయోజనత్వానికి ఇదే నిదర్శనమంటున్నారు

అమెరికా వైమానిక గూఢచారి చర్యల తాత్కాలిక నిలుపుదల

వియంతియాన్, డిసెంబరు 29

లావోస్‌లో కెట్టైన్ కాంగ్‌లీ సేనల ఆచూకీనీ, వాటికి సోవియట్ పక్షాల సంగతినీ కనిపెట్టడానికి ప్రయత్నించి అమెరికా విమానం నిన్న కాల్పులకు గురికావడంతో, ఈ వైమానిక చర్యను అమెరికా అధికారులు ప్రస్తుతానికి నిలిపివేశారు

వియంతియాన్‌లో ఇప్పుడున్న విప్లవ ప్రభుత్వం కోరినట్లయితే యుద్ధానికి విమానం లభ్యం కాగానే ఈ వైమానిక చర్యలను తిరిగి ప్రారంభిస్తాట

1960

నిరాశా సంవత్సరమని గైట్స్కెల్

లండన్, డిసెంబరు 29

1960వ సంవత్సరం "వాల్జిమ్మమా ఆశాభంగాకరమూ, భ్రమరహిత" వత్సరమని బ్రిటిష్ లేబర్‌పార్టీ మిత వాదనాయకుడు గైట్స్కెల్ పేర్కొన్నారు.

ఆయన తనపార్టీ సభ్యులకొక సందేశమిస్తూ యిలా చెప్పారు అంతర్జాతీయ సంబంధాలు బాగా దెబ్బతినిపోయాయి ఈ సంబంధాలు అంతబాగా ఎప్పుడూ లేవన్నది ఒక చెడు పదంగా తయారైంది టోరీల హామీలు గాలికెగిరిపోయాయి ఇకమనపార్టీ సంగతి 1959 ఎన్నికల్లో కలిగిన ఆశాభంగం అనంతరం, జేవాన్ చావుపడుగు పాలైంది రక్షణ విధానంపై పెద్ద వివాదమే చెలరేగింది టోరీల నాయకత్వాన బ్రిటన్ నాయకత్వం వహించలేక పోతోంది విరాసలో నైనా ప్రభుత్వానికి స్థానమిచ్చే విషయమై మనమే సంభాషణలు ప్రారంభించడానికి చొరవతీసుకోవాలి. మధ్య యూరప్‌లో పరిమిత నిరాయుధీకరణ మండలాన్ని ఏర్పరచడానికి సంప్రతింపులు ప్రారంభం కావాలి."

తాయ్‌లాండ్‌పై టిటో విమర్శ

బాంకాక్, డిసెంబరు 29

లావోస్‌లో జనరల్ ఫౌమీనోసవాన్ విద్రోహ సేనలకు తాయ్‌లాండ్ ప్రభుత్వం బాహాటంగా సైనిక సహాయం అందజేసిందని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఇటీవల యుగోస్లావియా పార్లమెంటులో ప్రసంగిస్తూ అన్నారు

వాస్తవ విషయాలు తెలియక టిటో ఇటువంటి విపర్యయ చేశారని తాయ్‌లాండు విదేశాంగశాఖవారొక ప్రకటన చేశారు

కెట్టైన్ కాంగ్‌లీ సేనలు ఓడిపోయి, జనరల్ నోసవాన్ సేనలు విజయం సాధించాయనీ, దీనితో లావోస్ విషయమై సర్వసమన్వయ పరిష్కారమయి పోయిందనీ తాయ్‌లాండ్ రక్షణశాఖ మంత్రి వ్యాఖ్యానించాడు.

జోర్డాన్‌లో 11 మందికి ఉరిశిక్ష

అమ్మాన్, డిసెంబరు 29

గత ఆగస్టులో జోర్డాన్ ప్రజలు సంబంధంలేనివారని చెప్పి, జోర్డాన్ ప్రభుత్వం 11 మంది వ్యక్తులకు ఉరిశిక్ష విధించింది.

కారు అమ్మకం

46 సూపర్ డీలక్స్ - పోర్డు V8 కారు అమ్మకానికి సిద్ధంగావున్నది

వాసిరెడ్డి కృష్ణమూర్తి

చేబ్రోలు గుంటూరుజిల్లా

ప్రకటన

కృష్ణా జిల్లా గంధిగారు తాలూకా జయంతి గ్రామ కాపురస్తురాలు నా తల్లియైన సీతారత్నమ్మ సుమారు డెబ్బది సంవత్సరాల ముదుసలి. సువ్వ స్థితిలో లేదు ఈ అవకాశముపయోగించుకొని కొందరు ఆమెపేరన్న సిరాస్తులను అన్యాక్రాంతముచేయు ప్రోత్సాహపరుస్తున్నట్లు తెలియుచున్నది కాన ఎవరైనా ఆస్తి ఆమెలు క్రయం, తనఖాలాంటి వ్యవహారము జరిగినచో అమెపేర ప్రాంగణ నోట్లు వగైరా వ్రాయించినను అవి చెల్లనేరవని, నాకుగల హక్కులను పైండు చేయవని యిందుమూలంగా తెలియజేయడమైనది.

కాజా కృష్ణమూర్తి

ఉభయ జర్మనీల వ్యాపార ప్రతినిధులమధ్య ఒప్పందం

బెర్లిన్, డిసెంబరు 29

ఉభయ జర్మనీల మధ్యనున్న వ్యాపార ఒడంబడికను పునరుద్ధరించడానికి తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు అంగీకరించాయని నేడు పశ్చిమ బెర్లిన్‌లో అధికార ప్రకటన వెలువడింది.

ఉభయ దేశ ప్రభుత్వాలకు చెందిన వ్యాపార ప్రతినిధులు కొత్తగా ఏడు గంటలపాటు సమావేశమయిన అనంతరం ఈ సంయుక్త నిర్ణయానికి వచ్చారు ఈ నిర్ణయం నిన్న జరిగింది.

ఉభయ దేశాలమధ్య లోగడవున్న "అంతర్మండల ఒప్పందం" (తూర్పు పశ్చిమ సుంకాలకు) డిసెంబరు 31 తో కాలదోషం పడుతుంది.

దుర్గాపూర్ రెండో ఓవెన్ ప్రారంభం

దుర్గాపూర్, డిసెంబరు 29

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి చెందిన రెండో కోక్ ఓవెన్ విభాగం ఈనెల 27 వ తేదీ ఉదయం ఉత్పత్తి ప్రారంభించింది. మొదటి విభాగం ఈ సంవత్సరం నవంబరు ఆఖరులో పని ప్రారంభించింది. ఈ ఉక్కు కర్మాగారంలో మొత్తం మూడు కోక్ ఓవెన్ బ్యాటరీలుంటాయి. ఒక్కొక్కదానిలో 78 కొలిమి లుంటాయి

కమ్యూనిజం వలస వాదమట

జనసంఘ తీర్మానం

లక్నో, డిసెంబరు 29

పశ్చిమదేశాల వలసపాలనా తత్వం నూతన స్వాతంత్ర్య దేశాలను ఆక్రమించుకోవడానికి అవకాశాలను ఉపయోగించుకొంటూందనీ, ఇదిలా ఉండగా ఇంతకంటే ప్రమాదకరమైన వలసపాలనా తత్వం - అంతర్జాతీయ కమ్యూనిజం - ప్రపంచమంతా ఆక్రమించుకుంటున్నదనీ అఖిలభారత జనసంఘ కార్యవర్గం నేడిక్కడ అంతర్జాతీయ పరిస్థితులపై ఒక తీర్మానం చేసింది

టిబెట్టు అందుకు ఒక ఉదాహరణగా పేర్కొంది

సోవియట్ సహాయ నిరాకరణవలన నిరాయుధీకరణ చర్చలు నిలిచిపోయినట్లు జనసంఘం ఈతీర్మానంలో ఆరోపణ చేసింది. ఇతర రాజ్యాలను పిలిచి ఈ సంభాషణలను కొనసాగించాలని సూచించింది

భారత భూభాగం తనదేనంటూ చైనా చెప్పిన మాటలను సుజువుపరచుకోడానికి తగు సాక్ష్యాధారాలు చూపించలేక పోయిందనీ, అందుచేత చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని స్వాధీనపరచుకోడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ కోరింది భారతదేశం చైనాపట్ల మొత్తంగా వ్యవహరించుతున్నదని ఆరోపణ చేసింది.

అమెరికాలో మహాత్మా గాంధీ స్టాంపులు

న్యూఢిల్లీ, డిసెంబరు 29

రేపే భారత రిపబ్లిక్ దినోత్సవం నాడు మహాత్మాగాంధి స్టాంపులను ప్రచురించడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. స్టాంపుపై మహాత్మా గాంధీ చిత్రపటంతోబాటు "చీకటి నుండి వెలుతురులోకి" అనే పదం - చర్కాబొమ్మ ఉంటాయి నాల్గువెంట్లు, ఎనిమిదిపెంట్లు విలువగల్గిన స్టాంపులను ప్రచురిస్తారు

తృతీయ ప్రణాళిక: వాణిజ్యవర్గాల విమర్శ

బొంబాయి, డిసెంబరు 29

తృతీయ ప్రణాళిక ముసాయిదాలో ఉదహరించిన పన్నులన్నింటినీ విధించితే తృతీయప్రణాళిక ఆఖరుకు సంవత్సరానికి రు 500 కోట్లపన్నులు అదనంగా దేశం భరించవలసి వుంటుందని భారత వాణిజ్య మండలి సమాచారాన్నిబట్టి తెలుస్తూంది

భారత వాణిజ్యమండలి ప్రణాళిక సంఘానికి ఒక మెమోరాండం సమర్పిస్తూ తృతీయ ప్రణాళిక అయిదు సంవత్సరాలలోను కలిపి రు 1650 కోట్లు భరించడం తలకుమించిన బరువు అని తెలియజేశారు

తగినంత ఉత్పత్తి పెంపుదల లేకుండా రుణగ్రస్త ద్రవ్యవిధానాన్ని అవలంబించడంవలన ఆర్థిక వ్యవస్థ చాలా ఒడుదుడుకులకు లోనైందని తెలియజేశారు రు 10,200 కోట్ల మేరకు తృతీయ ప్రణాళిక పెట్టుబడి పెడుతూ, రు 550 కోట్లు రుణగ్రస్త ద్రవ్య విధానం అవలంబించడం చాలా కష్టమని తెలియజేశారు.

విదేశాలనుండి తృతీయ ప్రణాళికకు ఎంతసహాయం లభించునుంగో తెలుసుకోవలసింగిగా కూడా ఈ మెమోరాండంలో కోరారు.

మెమోరాండంలో భారత వాణిజ్య మండలివారు ఇంకా ఇలాకోరారు

1. ఉత్పాదక యంత్రాలు, వినిమయ సరకులుకూడా ఎక్కువగా తయారుచేయాలి.

2. రుణగ్రస్త ద్రవ్య విధానాన్ని అవలంబించకుండా ఉంటూనే ధరల స్థిరీకరణ సాధ్యమవుతుంది అంతేగాక ఉత్పత్తిని ఎక్కువచేయడానికి తగు ప్రోత్సాహం ఇవ్వడంకూడా అవసరం

8 ప్రైవేటు రంగంలో ఇంకా పెట్టుబడి పెట్టడానికి అవకాశం యివ్వాలి. ప్రణాళికా పెట్టుబడిని పంచడంలో నిర్దిష్టమైనవిమ్మత్తి అంటూ ఉండకూడదు

4 ప్రణాళిక వెలుపల జరుగుతున్న ఖర్చు చాలా ఎక్కువగా ఉండటంవలన బడ్జెట్టుద్వారా జరుగుతున్న ఖర్చునుకూడా నిపుణులచే పరిశీలింపజేయాలి.

5 ప్రభుత్వ రంగంలో పరిశ్రమలలో ధరలు ఏమూలాత్రాలపై నిర్ణయించుతారో ఆమూలాలే ప్రైవేటురంగంలో వర్తింపజేయాలి. రెండింటికీ పన్నుల విధింపులోనూ, ధరల నిర్ణయం విషయంలోనూ ఎటువంటి విచక్షణాఉండకూడదు

భోపాల్‌లో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

భోపాల్, డిసెంబరు 29

భోపాల్ మున్సిపల్ బోర్డుకుచెందిన పారిశుద్ధ్య కార్మికులు నేడుకూడా సమ్మెకొనసాగించారు. హరిజన్ కార్మికుల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి ఎల్ ధన్వార్ నేడుకూడ నిరశన వ్రతం కొనసాగించారు

వీరు ఈ దీక్షపూని ఇప్పటికి మూడు రోజులు.

పని స్థితిగతులు మెరుగ్గావాలని, బర్తరఫ్ చేయబడిన కార్మికులను, సస్పెండు చేసిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, లోగడ ఒప్పందానుసారం పాత జీతం బాకీలను వెంటనే చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

తృతీయ ప్రణాళిక: వాణిజ్యవర్గాల విమర్శ

బొంబాయి, డిసెంబరు 29

తృతీయ ప్రణాళిక ముసాయిదాలో ఉదహరించిన పన్నులన్నింటినీ విధించితే తృతీయప్రణాళిక ఆఖరుకు సంవత్సరానికి రు 500 కోట్లపన్నులు అదనంగా దేశం భరించవలసి వుంటుందని భారత వాణిజ్య మండలి సమాచారాన్నిబట్టి తెలుస్తూంది

భారత వాణిజ్యమండలి ప్రణాళిక సంఘానికి ఒక మెమోరాండం సమర్పిస్తూ తృతీయ ప్రణాళిక అయిదు సంవత్సరాలలోను కలిపి రు 1650 కోట్లు భరించడం తలకుమించిన బరువు అని తెలియజేశారు

తగినంత ఉత్పత్తి పెంపుదల లేకుండా రుణగ్రస్త ద్రవ్యవిధానాన్ని అవలంబించడంవలన ఆర్థిక వ్యవస్థ చాలా ఒడుదుడుకులకు లోనైందని తెలియజేశారు రు 10,200 కోట్ల మేరకు తృతీయ ప్రణాళిక పెట్టుబడి పెడుతూ, రు 550 కోట్లు రుణగ్రస్త ద్రవ్య విధానం అవలంబించడం చాలా కష్టమని తెలియజేశారు.

విదేశాలనుండి తృతీయ ప్రణాళికకు ఎంతసహాయం లభించునుంగో తెలుసుకోవలసింగిగా కూడా ఈ మెమోరాండంలో కోరారు.

మెమోరాండంలో భారత వాణిజ్య మండలివారు ఇంకా ఇలాకోరారు

1. ఉత్పాదక యంత్రాలు, వినిమయ సరకులుకూడా ఎక్కువగా తయారుచేయాలి.

2. రుణగ్రస్త ద్రవ్య విధానాన్ని అవలంబించకుండా ఉంటూనే ధరల స్థిరీకరణ సాధ్యమవుతుంది అంతేగాక ఉత్పత్తిని ఎక్కువచేయడానికి తగు ప్రోత్సాహం ఇవ్వడంకూడా అవసరం

8 ప్రైవేటు రంగంలో ఇంకా పెట్టుబడి పెట్టడానికి అవకాశం యివ్వాలి. ప్రణాళికా పెట్టుబడిని పంచడంలో నిర్దిష్టమైనవిమ్మత్తి అంటూ ఉండకూడదు

4 ప్రణాళిక వెలుపల జరుగుతున్న ఖర్చు చాలా ఎక్కువగా ఉండటంవలన బడ్జెట్టుద్వారా జరుగుతున్న ఖర్చునుకూడా నిపుణులచే పరిశీలింపజేయాలి.

5 ప్రభుత్వ రంగంలో పరిశ్రమలలో ధరలు ఏమూలాత్రాలపై నిర్ణయించుతారో ఆమూలాలే ప్రైవేటురంగంలో వర్తింపజేయాలి. రెండింటికీ పన్నుల విధింపులోనూ, ధరల నిర్ణయం విషయంలోనూ ఎటువంటి విచక్షణాఉండకూడదు

ప్రతి వెయ్యి గుంది ప్రజలకు ఒక్కొక్క పోలీసు మద్రాసు రాష్ట్రంలో వున్నారని శ్రీ కె ఆర్ మెనాయి అన్నారు





సంపాదకవర్గం: పొట్టూరి హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ -2.